www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 282 ISSUE : 282 | సోమవారం, 9 మార్చి, 2026 MONDAY, MARCH 9, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## 30 నెలల్లో పాలమూరు పూర్తి



- 2027 మార్చికల్లా కల్వకుర్తి, నెట్టెంపాడు భీమా, కోయిల్‌సాగర్ పూర్తి
- జూరాల డీసిల్టింగ్ పనులు ప్రారంభించాలి: మంత్రి ఉత్తమ్

2 లో..

# విశ్వవిజేతగా భారత్




- వరుసగా రెండోసారి టీ20 ప్రపంచ కప్ భారత్ కైవసం
- ముచ్చటగా మూడుసార్లు పొట్టి క్రికెట్‌లో రారాజు
- ఫైనల్లో హాఫ్ సెంచరీలతో రాణించిన సంజూ, అభిషేక్, ఇషాన్
- ఆఖర్లో శివాలెత్తిన శివమ్ ధూబే
- బౌలింగ్‌లో కివీస్ బ్యాటర్లను బెంబేలెత్తించిన బుమ్రా
- 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చిత్తు

టీ20 ప్రపంచ కప్ 2026లో టీమిండియా అద్భుతం చేసింది. వరుసగా రెండోసారి ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుంది. ముచ్చటగా మూడు సార్లు పొట్టి ఫార్మాట్లో విశ్వవిజేతగా నిలిచిన ఏకైక జట్టుగా చరిత్ర సృష్టించిం ది. అచ్చిరాదన్న అహ్మదాబాద్ స్టేడి యంలో సూర్యసేన.. కివీస్‌పై పూర్తి ఆధి పత్యం ప్రదర్శించింది. నరేంద్ర మోదీ స్టేడియంలో టీమిండియా బ్యాటర్లు, బౌలర్లు, ఫీల్డర్లు చెలరేగిన వేళ.. కివీస్ చిత్తు అయింది. 256 పరుగుల ఛేదనకు దిగిన న్యూజిలాండ్.. 159కే ఆలౌటైంది.










# యుద్ధ ప్రళయం?


- పశ్చిమాసియా యుద్ధంలో ప్రమాదకర మలుపు!
- ఇరాన్‌లో ఇంధన నిల్వ కేంద్రాలపై ఇజ్రాయెల్, అమెరికా దాడులు
- అంతరిక్ష సంస్థ హెడ్‌క్వార్టర్స్, ఇస్ఫహాన్ ఎయిర్‌పోర్ట్ ధ్వంసం
- 'గల్ఫ్'లోని చమురు రిఫైనరీలు, ఎయిర్‌పోర్ట్‌లపై ఇరాన్ దాడులు
- బహ్రెయిన్‌లోని అమెరికా నేవీ బేస్‌పై దాడి
- కువైట్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుపై క్షిపణి దాడి

దుబాయ్/వాషింగ్టన్, మార్చి 8: పశ్చిమాసియా యుద్ధం ప్రమాదకర మలుపు తిరుగుతోంది. ఇరువైపులా ఎవరూ వెనక్కి తగ్గని స్థితిలో పరస్పర దాడులు మిలిటరీ, రక్షణ పరిమితులు దాటి విపరీత పరిణామాల వైపు దారితీస్తున్నాయి. పౌర ఆస్తులు, చమురు రిఫైనరీలు, చమురు నిల్వ కేంద్రాలు, విమానాశ్రయాలు వంటి కీలక మౌలిక సదుపాయాల విధ్వంసం వైపు అడుగులు పడుతున్నాయి. ఇరాన్‌లోని విమానాశ్రయాలు, పారిశ్రామిక ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్, అమెరికా.. తాజాగా పెట్రోలియం నిల్వ కేంద్రాలను, తాగునీటి కోసం ఉద్దేశించిన మిగతా 2లో..

### ఇరాన్‌లో ఇంధన నిల్వ కేంద్రాలే లక్ష్యంగా ఆదివారం

రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. టెహ్రాన్‌తో పాటు సమీపంలోని కరాజ్ ప్రాంతాన్నీ టార్గెట్ చేసింది. ఈ దాడి అనంతర దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది యుద్ధమా? లేక ప్రళయమా? అంటూ నెటిజన్లు వీడియోలను చూసి నోరెళ్లబెడుతున్నారు. ఇజ్రాయెల్ దాడులతో భారీ విధ్వంసం జరిగింది. ఇంధన నిల్వ కేంద్రాల్లో భారీ ఎత్తున అగ్నికీలలు ఎగసిపడ్డాయి. అంత రాత్రివేళ కూడా అగ్నికీలల కాంతిలో దట్టమైన పొగ కనుచూపు మేర అంతా వ్యాపిస్తూ భయానక దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. సమీపంలోని రహదారులపై ప్రయాణించిన అనేక మంది ఈ దృశ్యాలను రికార్డు చేసి నెట్టింట పంచుకున్నారు. అగ్ని జ్వాలలు నగర వీధులను కబళిస్తున్నట్టుగా ఆ దృశ్యాలు కనిపించాయని స్థానికులు వ్యాఖ్యానించారు. ఈ వీడియోలు ప్రస్తుతం నెట్టింట కలకలం రేపుతున్నాయి.





# విద్యార్థినులకు ఈవీ స్కూటీలు

- ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట..
- ఆర్థికంగా శక్తిమంతులను చేస్తున్నాం
- మహిళా రైతుల కృషి మరువలేనిది
- కాళ్లకు కట్టెలతో శ్రీశైలానికి పాదయాత్ర
- మహిళా శక్తితోనే ట్రిలియన్ డాలర్ల తెలంగాణ
- హైదరాబాద్ కాలుష్య రహిత నగరం కావాలి
- మూసీ ప్రక్షాళనను అడ్డుకోవద్దు
- 13న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం
- జర్నలిస్టులకు ఫ్యూచర్‌సిటీలో మోడల్ కాలనీ
- ఇళ్ల స్థలాలపై త్వరలోనే తీపి కబురు చెబుతాం
- ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టుల మధ్య తేడా లేకుండా అందరికీ న్యాయం చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 8:

కాలేజీ విద్యార్థినులకు త్వరలో ఉచితంగా ఎలక్ట్రిక్ (ఈవీ) స్కూటీలు అందించబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఆ వాహనాలకు జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. నగరంలో కాలుష్యాన్ని వెదజల్లుతున్న 2,500 ఆర్టీసీ డీజిల్ బస్సులను డిసెంబరులోపు జిల్లాలకు తరలించి, వాటి స్థానంలో పూర్తి స్థాయిలో ఈవీ బస్సులను ప్రవేశపెడతామన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని మిగతా 2లో..

> "200 బిలియన్ డాలర్ల ఎకానమీగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 8 ఏళ్లలో ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడం కోసం పనిచేస్తున్నాం. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేసి అంతర్జాతీయ సంస్థలను ఆహ్వానించాం. కోటి 30 లక్షల జనాభా ఉన్న క్యూర్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టర్‌గా మారుస్తాం. సౌత్ కొరియా, న్యూయార్క్, టోక్యోతో హైదరాబాద్ పోటీపడేలా ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రయాణంలో మహిళలే రాష్ట్రానికి వెన్నెముక."
>
> – సీఎం రేవంత్‌రెడ్డి



## మండలి భేటీలూ.. ఇక అసెంబ్లీ భవనంలోనే

2 లో..

## ఏ కుటుంబంలో పుట్టినా.. మహిళలపై వివక్షే

- 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంతో సీఎం ఆడబిడ్డలను అవమానించారు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్, (వార్త వేది సూర్య)-మార్చి 8:

ఏ కుటుంబంలో పుట్టినా.. మహిళలపై చాలా సందర్భాల్లో వివక్ష కొనసాగుతూనే ఉందని.. తండ్రి, అన్న, భర్త వంటి వారు కూడా వారిని తక్కువ చేసి చూస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆమె ఆదివారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో మహిళలతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాగృతి ఆధ్వర్యంలో రూపొందించిన 'గివ్ హర్‌స్పేస్' పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. సమాజంలోని పురుషాధిక్యతను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించాల్సిన అవసరం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన 'స్టాండ్ విత్ హర్' మిగతా 2లో..



## మత్తు పదార్థాలతో ఎన్నో అనర్థాలు

- యువతకు అవగాహన కల్పిస్తున్న ప్రధానోపాధ్యాయుడు రాచకొండ భాస్కర్
- అభినందిస్తున్న మేధావులు, ప్రజలు, యువత



చౌటుప్పల్, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):

యువత చెడు మార్గాలకు బానిస కాకుండా ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు విన్నత రీతిలో యువతకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ బ్యానర్లను తీసుకొని ఒక మైకు పట్టుకుని ప్రజలకు సంతలో అవగాహన కల్పిస్తున్నాడు తమ వంతు కర్తవ్యంగా భావించి యువతను చెడు మార్గంలో నడవదు అంటూ తన వ్యక్తిగత పనులను వదులుకొని గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తున్నారు. కుర్రో కుర్రో అంటూ కొయ్యదొర వేషధారణలో డ్రగ్స్ గంజాయి రోడ్డు భద్రత పై వినూత్నంగా అవగాహన కార్యక్రమం కుర్రో కుర్రో మిగతా 2లో..

## సింగరేణిలో రేవంత్ సర్కార్ లూటీ గుట్టు రట్టు!

- ఎస్సార్పీ ఓసీ-2 టెండరుతో బాగోతం బయటకు
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపణలు



2 లో..

# విద్యార్థినులకు ఈవీ స్కూటీలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాభవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు అ త్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భం గా మహిళా జర్నలిస్టులను సన్మానించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఏటా మహిళా దినోత్సవం నాడు కేవలం శుభాకాంక్షలు చెప్పడమే కాకుండా.. వేలా ది మంది ఆడబిడ్డలను పిలిచి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను వివరిస్తున్నామని తెలిపారు. దేశంలో రాష్ట్రపతి, ప్రధాని, లోక్‌సభ స్పీకర్, ముఖ్యమంత్రులు, పార్టీ అధ్యక్షులుగా మహిళలకు అన్ని అత్యున్నత పదవులు ఇచ్చింది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్ అన్నారు. ఉక్కు మహిళ సోనియాగాంధీ స్ఫూర్తితోనే తెలంగాణ ఏర్పడిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో కలెక్టర్లు, ఎస్పీలుగా ఎక్కడ ఏ అవకాశం వచ్చినా మహిళా అధికారులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ముఖ్యమైన శాఖలకు మహిళలు బాధ్యత వహిస్తున్నారని, హైదరాబాద్ లాంటి కీలక జిల్లాకు కలెక్టర్‌గా మహిళ ఉన్నారని తెలిపారు. ఎస్ఐబీలో పనిచేస్తున్న ఒక మహిళా అధికారి చొరవతో 700 మంది మావోయిస్టులు లొంగిపోవడం మహిళల కార్యదీక్షకు నిదర్శనమని కొనియాడారు. మహిళలను తాము కేవలం లబ్ధిదారులుగా చూడటం లేదని, వారిని ఆర్థికంగా శక్తివంతులను చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

**జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై త్వరలో నిర్ణయం**

తన ప్రయాణంలో అనేక మంది జర్నలిస్టులు, మహిళా జర్నలిస్టులు శ్రేయోభిలాషులుగా ఉన్నారని సీఎం రేవంత్ తెలిపారు. ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టుల మధ్య తేడా లేకుండా అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 'జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై త్వరలోనే మంచి వార్త చెబుతాం. చట్టం వల్ల ఇబ్బంది లేకుండా ఇళ్ల స్థలాలపై నిర్ణయం తీసుకుంటాం. ముఖ్యంగా ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టుల కోసం ఒక అద్భుతమైన కాలనీని డిజైన్ చేస్తాం' అని సీఎం ప్రకటించారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు కథనాలపై ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేస్తామన్నారు. జర్నలిస్టుల ముసుగులో కొందరు చేసే పనులను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. 'గతంలో ప్రగతి భవన్‌లోకి మహిళా జర్నలిస్టులు ఎంత మంది వచ్చారు? ఇప్పుడు అంతా వస్తున్నారు. ఇది ప్రజా వేదిక' అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అజరుద్దీన్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఐ అండ్ పీఆర్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## మండలి భేటీలూ.. ఇక అసెంబ్లీ భవనంలోనే

- పునరుద్ధరించిన శాసనమండలి హాల్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 8:

తెలంగాణ శాసనమండలి సమావేశాలు కూడా ఇకపై అసెంబ్లీ భవనంలోనే జరగనున్నాయి. ఈ నెల 16న ప్రా రంభం కానున్న బడ్జెట్ సమావేశాల నుంచే ఇది అమల్లోకి రానుంది. ఈ మేరకు అసెంబ్లీ భవనంలో పునరుద్ధరించిన మండలి సమావేశ మందిరాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆ మందిరానికి అనుబంధంగా పునరుద్ధరించిన తన చాంబర్‌ను, చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చాంబర్‌ను, మంత్రులు, మండలి సభ్యుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లాంజ్‌లను సీఎం పరిశీలించారు. తన కోసం ఏర్పాటు చేసిన చాంబర్‌లో ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఇతర ఆహ్వానితులతో కొద్దిసేపు సమావేశమయ్యారు. పార్లమెంటు తరహాలో అసెంబ్లీ ప్రాంగణంలోనే కాన్‌స్టిట్యూషన్ క్లబ్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. అలాగే అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఈ నెల 16న కొత్త గవర్నర్‌తో ఆవిష్కరింపజేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రు లు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, జూ పల్లి కృష్ణారావు, అజారుద్దీన్, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# యుద్ధ ప్రళయం?

(మొదటి పేజీ తరువాయి)

డీసాలినేషన్ ప్లాంట్లనూ లక్ష్యంగా చేసుకున్నాయి. ఇరాన్ అంతరిక్ష సంస్థ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేశాయి. ఈ దాడుల్లో ఆస్పత్రులు, స్కూళ్లు కూడా దెబ్బతింటున్నాయి. మరోవైపు అరబ్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలతోపాటు చమురు రిఫైనరీలు, పౌర విమానాశ్రయా లు, హోటళ్లు, జనావాసాలపైనా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు పడుతున్నాయి. తాజాగా డీసాలినేషన్ ప్లాంట్లపైనా ఇరాన్ డ్రోన్లు ప్రయోగిస్తోంది.

**టెహ్రాన్‌లో ఆయిల్ డిపోపై భారీ దాడి**

ఇరాన్ రాజధాని టెహ్రాన్ శివార్లలో, అల్బోర్జ్ ప్రావిన్స్‌లో ఉన్న నాలుగు భారీ ఇంధన నిల్వ కేంద్రాలు, ఒక డిస్ట్రిబ్యూషన్ కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ ఆదివారం దాడి చేశాయి. దీనితో పెట్రోలియం ఉత్పత్తులన్నీ అంటుకుని, భారీగా పేలుళ్లు, మంటలు చెలరేగాయి. సమీప ప్రాంతాలన్నీ నల్లటి విషవాయువులతో నిండిపోయాయి. ఈ ఘటనలో ఆరుగురు మరణించారని, 21 మంది గాయపడ్డారని ఇరాన్ వార్తా సంస్థ టాస్నిమ్ వెల్లడించింది. టెహ్రాన్‌లోని ఐఆర్‌జీసీ స్పేస్ ఫోర్స్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇరాన్ అంతరిక్ష సంస్థకు చెందిన పరిశోధన, కమాండ్ కంట్రోల్ కేంద్రాలు ఈ కార్యాలయంలోనే ఉన్నాయని.. ఇజ్రాయెల్‌పై నిఘా కోసం ఇరాన్ ప్రయోగించిన ఖయ్యామ్ ఉపగ్రహ నియంత్రణ విభాగం కూడా ఇందులోనే ఉందని పేర్కొంది. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ ఎయిర్‌పోర్టులో ఎఫ్-14 యుద్ధ విమానాలను, క్షిపణి రక్షణ వ్యవస్థను ధ్వంసం చేశామని వెల్లడించింది. నార్వేలోని అమెరికా ఎంబసీ వద్ద ఆదివారం పేలుడు సంభవించింది. అయితే ఈ పేలుడుతో పెద్దగా నష్టమేమీ జరగలేదని, ఎవరికీ గాయాలు కాలేదని నార్వే వెల్లడించింది. పేలుడుకు పాల్పడినవారి కోసం గాలిస్తున్నట్టు తెలిపింది. అరబ్ గల్ఫ్ దేశాలపై దాడిపట్ల తాము క్షమాపణ కోరుతున్నామని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రకటించినా.. దాడులు మాత్రం ఆగలేదు. అమెరికా, ఇజ్రాయెల్‌లే తొలుత ఇరాన్‌పై యుద్ధం మొదలుపెట్టాయని, అలాంటప్పుడు రక్షణ కోసం గల్ఫ్‌లోని ఆ దేశాల స్థావరాలపై దాడులు చేసేందుకు ఇరాన్‌కు హక్కు ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఆదివారం స్పష్టం చేశారు. ఈ క్రమంలో యూఏఈపై ఇరాన్ పెద్ద సంఖ్యలో డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసింది. అబుధాబి, కువైట్, సౌదీలోని అల్ ఖర్జ్ తదితర ప్రాంతాల్లో వరుసగా పేలుళ్లు వినిపించాయి.

# ఏ కుటుంబంలో పుట్టినా.. మహిళలపై వివక్షే

(మొదటి పేజీ తరువాయి)

అనే కార్యక్రమాన్ని కవిత తీవ్రంగా ఖండించారు. మహిళల పక్కన పురుషులు ఉంటేనే ఆడవాళ్లకు భద్రత ఉంటుందన్నట్లుగా కార్యక్రమం ఉందని, ఇది ఆడబిడ్డలను అవమానించడమేనని ఆమె మండిపడ్డారు. మహిళలను, చిన్న పిల్లలను రక్షించడం ఈ ప్రభుత్వానికి చేతకాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అ ధికారంలోకి వచ్చాక మహిళలపై నేరాలు పెరిగాయని, శాంతిభ ద్రతల నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమమైందని ఆ రోపించారు. మహిళలకు కేరళ తరహాలో ఉచిత విద్యను అం దించాలని డిమాండ్ చేశారు. సీఎం 99రోజుల ప్రణాళిక అంటు న్నారని, కాంగ్రెస్ మొదట మోసం చేసింది మహిళలనేనని విమ ర్శించారు. ఎన్నికలప్పుడు మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చా లని, లేనిపక్షంలో ప్రభుత్వపు 99మోసాలను ఎండగడుతూ జాగృతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు.

# విశ్వవిజేతగా భారత్


- వరుసగా రెండోసారి టీ20 ప్రపంచ కప్ భారత్ కైవసం
- ముచ్చటగా మూడు సార్లు పొట్టి క్రికెట్‌లో రారాజు
- ఫైనల్లో హాఫ్ సెంచరీలతో రాణించిన సంజూ, అభిషేక్, ఇషాన్
- ఆఖర్లో శివాలెత్తిన శివమ్ ధూబే
- బౌలింగ్‌లో కివీస్ బ్యాటర్లను బెంబేలెత్తించిన బుమ్రా
- 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చిత్తు

అహ్మదాబాద్: టీ20 ప్రపంచ కప్ 2026లో టీమిండియా అద్భుతం చేసింది. వరుసగా రెండో సారి ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుంది. ముచ్చటగా మూడు సార్లు పొట్టి ఫార్మాట్లో విశ్వవిజేతగా నిలిచిన ఏకైక జట్టుగా చరిత్ర సృష్టించింది. అచ్చిరాదన్న అహ్మదాబాద్ స్టేడియంలో సూర్యసేన.. కివీస్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. నరేంద్ర మోదీ స్టేడియంలో టీమిండియా బ్యాటర్లు, బౌలర్లు, ఫీల్డర్లు చెలరేగిన వేళ.. కివీస్ చిత్తు అయింది. 256 పరుగుల ఛేదనకు దిగిన న్యూజిలాండ్.. 159కే ఆలౌటైంది.

టీమిండియా నిర్దేశించిన 256 పరుగుల ఛేదనలో కివీస్ బ్యాటర్లు పూర్తిగా చేతులెత్తేశారు. టిమ్ సీఫర్ట్(52), కెప్టెన్ శాంట్నర్(43) మినహా ఇతర బ్యాటర్లు ఎవరూ ఎక్కువ సేపు క్రీజులో నిలబడలేకపోయారు. టీమిండియా బౌలర్ల ధాటికి వరుసగా పెవిలియన్ బాట పట్టారు. బుమ్రా 4, అక్షర్ పటేల్ 3, హార్దిక్ పాండ్య, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ తలొక వికెట్ పడగొట్టారు.

**టీమిండియా బ్యాటర్ల విధ్వంసం**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు. కివీస్ బౌలర్లకు చల్లటి సాయంత్రం వేళ ముచ్చెమటలు పట్టించారు. అభిషేక్ శర్మ(52), సంజు శాంసన్(89), ఇషాన్ కిషన్(54) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. ఆఖరిలో వచ్చిన దూబే(26*) మెరిపించాడు. బ్యాటర్ల విధ్వంసానికి టీమిండియా 5 వికెట్లు కోల్పోయి 255 పరుగులు చేసింది. కివీస్ బౌలర్లలో నీషమ్ 3, రచిన్ రవీంద్ర, హెన్రీ తలొక వికెట్ పడగొట్టారు.












# మత్తు పదార్థాలతో ఎన్నో అనర్థాలు

(మొదటి పేజీ తరువాయి)

బెజవాడ కనకదుర్గమ్మ పలుకు సమ్మక్క సారక్క పలుకు శ్రీశైలం మల్లన్న పలుకు కొరివి వీరన్న పలుకు జరిగింది చెప్తాను జరగబోయేది చెప్తాను జరుగుతున్నది చెప్తాను, కుర్రు, కొండ దేవత కుర్రు రామన్న లచ్చుమన్న సల్లంగా సూత్తూరు అంటూ సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం జడ్.పి.హెచ్.ఎస్ గోరంట్ల పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం జరిగే వారసంత సందర్భంగా కుర్రో కుర్రో అంటూ కొయ్య దొర వేషధారణలో గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తుపదార్థాలు మాదకద్రవ్యాలు గంజాయి సేవించడం వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని యువత వాటికి దూరంగా ఉండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకోవడం జరిగింది నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు భక్తులకు పంచుతూ ఫ్లెక్సీలు మైక్ సెట్ ద్వారా డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు రోడ్డు భద్రతపైఅవగాహన కల్పించారుఅదేవిధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రతి ఒక్కరూ క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని కోరుకున్నారు అలాగే మరుగున పడుతున్న జానపద కళలను కూడా కాపాడడం తన వంతు కర్తవ్యం గా భావించారు.

# 30 నెలల్లో పాలమూరు ప్రాజెక్టు పూర్తి: ఉత్తమ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 8:

వచ్చే 30 నెలల్లో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకల్లా కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేసి సమృద్ధిగా సాగు, తాగునీరు అందిస్తామన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా సహా దక్షిణ తెలంగాణ రైతులకు సరిపడా సాగు నీరందించడమే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఆదివారం జలసౌధలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాణ దశలోని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని చెప్పారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు రూ.909 కోట్లు, నెట్టెంపాడుకు రూ. 252 కోట్లు, భీమాకు రూ.200 కోట్లు, కోయిలసాగర్ ప్రాజెక్టుకు రూ. 185 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, పునరావాస పనులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వచ్చే జూన్ రెండో తేదీకల్లా రూ.5000 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ప్రాణహిత-చేవెళ్ల పథకంలో తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చినట్లే పాలమూరు-రంగారెడ్డి పథకంలో ఆఫ్‌టేక్ పాయింట్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడంతో లిఫ్ట్ ఖర్చులు పెరిగి రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లిందని ఉత్తమ్ చెప్పారు. జూరాల ప్రాజెక్టు డీసిల్టింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులపై గోబెల్స్ ప్రచారం చేస్తోందని ఆయ అన్నారు.

# సింగరేణిలో రేవంత్ సర్కార్ లూటీ గుట్టు రట్టు!

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 8:

సింగరేణి టెండర్లలో దోపిడీకి 'సైట్ విజిట్ సర్టిఫికెట్' ముసుగులో కాంట్రాక్టర్ల రింగ్ ఏర్పాటు చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ చేసిన లూటీ ప్రయత్నం గుట్టు రట్టయిందని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఓ ఫైనాన్షియల్ బిడ్‌ను దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏడుసార్లు ఎందుకు వాయిదా వేశారని తాము నిలదీయడంతో.. శ్రీరాంపూర్ ఓసీ-2 టెండర్ ఫైనాన్షియల్ బిడ్ల అసలు బాగోతం బయటపడిందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ డిమాండ్‌కు తలొగ్గి ఎట్టకేలకు సిండికేట్ ప్రమేయం లేకుండా పారదర్శకంగా బిడ్లు తెరిచేసరికి.. ఈ టెండర్ ఏకంగా మైనస్ 12 శాతానికి పూర్తయిందన్నారు. కొత్త నిబంధనలు తెచ్చాక సింగరేణిలో నమోదైన తొలి నెగెటివ్ బిడ్ ఇదేనని, సీఎం బావమరిది సృజన్‌రెడ్డి సిండికేట్‌ను బద్దలు కొడితే అసలైన పోటీ ఎలా ఉంటుందో, ధరలు ఎలా దిగివస్తాయో ఈ ఒక్క టెండర్ నిరూపించిందని అన్నారు.





# ప్రతి ఒక్కరూ శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

**శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, మార్చి 8 (వార్త వేదిక సూర్య):**
ప్రతి ఒక్కరూ శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు ఆదివారం చింతపల్లి మండలంలోని గోదుకొండ్ల, వెంకటేశ్వర నగర్ (మాల్) గ్రామంలో నిర్వహించిన శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన అన్నారు.శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని అని ఆయన కోరారు.

అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, కొండూరు శ్రీనివాస్, మల్లోజు జగన్, బద్దేపల్లి పులిరాజ్ గౌడ్, నిరంజన్ గౌడ్, పోచయ్య, శ్రీనివాస్ చారి, జగన్, తదితరులు పాల్గొన్నారు.





# పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**ఆత్మకూరు (ఎం), మార్చి 8 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం షాపురం గ్రామస్తులు వంగూరు గోవింద్ యాదవ్ కుమారుడు అనిల్ యాదవ్- మనస్సి,పల్లెర్ల గ్రామస్తులు నిమ్మారెడ్డి అశోక్ రెడ్డి బావమరిది హరీష్ రెడ్డి- ప్రవంతి రెడ్డి, కొరటికల్ గ్రామస్తులైన ఎరుకల రాములు గౌడ్ కుమారుడు శ్రీకాంత్ గౌడ్- మానస, రాయిపల్లి మాజీ సర్పంచ్ పంజాల వెంకటేష్ గౌడ్ కుమార్తె ఉష -సాయి తేజ గౌడ్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మహిళ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన సామాజికవేత్త, బి.సి.సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్**


**దేవరకొండ, మార్చి 8 (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ పట్టణంలో జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేవరకొండ నియోజకవర్గంలో, వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మరియు సామాజిక సేవ దృక్పథం కలిగిన మహిళ ప్రముఖులను గుర్తించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమాజంలో సేవ చేస్తూ అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తూ, సమాజంలో అగ్రగామిగా ఉంటూ చాలా మంది మహిళలను చైతన్యపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి సంధ్య రెడ్డి, పుణుగురి లింగయ్య, రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేశ్, చేరిపల్లి జయలక్ష్మి, పెరికేటి శ్రీనివాస చారి, పున్న బిక్షమయ్య, భీమగోని శివ గౌడ్, వనం చంద్రకళ, బి.సి హాస్టల్ వార్డెన్ (బాలికలు) రేణుక, డాక్టర్ విజయ, డాక్టర్ శశికళ, డాక్టర్ రుణాదేవి, శిరీష, సావిత్రి, ఎం.ఏ ఖాలిక్, శిగ శ్రీనివాస్, వివిధ సంస్థల్లో పనిచేస్తున్న సన్మానాన్ని పొందిన మహిళలు మరియు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

## ధర్వేశిపురంలో భక్తుల రద్దీ



**నల్లగొండ టౌన్, మార్చి 8 (వార్త వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా కనగల్ మండల పరిధిలోని ధర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు . అమ్మవారికి బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మరికొందరు కోళ్లు, ఏటలు బలిచ్చి దావతులు జరుపుకున్నారు. సుమారు 20, 000 మంది రేణుకా యల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

## మంద ముత్తమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన జాలే నరసింహారెడ్డి తిలక్ రెడ్డి



**దేవరకొండ, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):**
ఆదివారం నాడు చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన మంద ముత్తమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని వారు అందుబాటులో లేని కారణంగా టెలిఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులను పారమర్శించి భరోసా కల్పించి గ్రామ నాయకుల ద్వారా దహన సంస్కారాల నిమిత్తం 10,000రూ,, అక్షరాల పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన నాయకులు జాలే నరసింహారెడ్డి తిలక్ రెడ్డిఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటయ్య, డైరెక్టర్ అంకుల్, చాట్ల వెంకటయ్య, బలరాం, డీలర్ శంకర్, యాదయ్య, వార్డు సభ్యులు ఆంజనేయులు, మరియు తదితరులు పాల్గొన్నారు.




# షాపల్లి గ్రామంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**విజేతలకు బహుమతులు**

**నల్లగొండ బ్యూరో, మార్చి 8 (వార్తా వేదిక సూర్య )**
నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం షాపల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ ఉన్నత పాఠశాలలో మహిళలకు ఆటలు పోటీలను నిర్వహించారు. జరిగిన కార్యక్రమంలో గ్రామ మహిళలు వివిధ ఆటలలో ఉత్సవంగా పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఐఎన్ టీ యూసీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోలి శ్రావణి రెడ్డి విజేతలైన మహిళలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు, బాలికలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు వీరికి ఐఎన్టీయూసీ నాయకురాలు గోలి శ్రవణ్ రెడ్డి బహుమతులు అన్నదాన కార్యక్రమం తన సొంత ఖర్చులతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి రెడ్డిని పలువురు శాలువతో సన్మానించి అభినందించారు.

షాపల్లి సర్పంచి ఏర్పుల మంజుల, హై స్కూల్ ప్రిన్సిపాల్ బకరం కవిత, వి బి కె ఉడతల స్వాతి, ఐ ఎన్ టి సి పార్టీ నెంబర్స్ కుంభం సుమలత, చింత నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**మోత్కూరు, (అడ్డగూడూరు) మార్చి 08, (వార్తా వేదిక సూర్య):**
సమాజంలో మహిళలందరూ మహిళా సాధికారత సాధించాలంటే అన్ని రంగాలలో ముందు ఉండాలని మండల లీగల్ సేల్ వాలీంటర్ కురిమేటి యాదయ్య అన్నారు. ఆదివారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని సంఘమిత్ర భవనంలో మహిళలకు, సంఘమిత్ర సభ్యులకు మహిళ చట్టాలపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలకు ఏలాంటి సమస్యలు వచ్చినా లీగల్ పరంగా 15100 ,ఉచిత న్యాయ సేవలు పొందుటకు 100,112 కాల్ చేసి చేయవచ్చునని సూచించారు ఈ కార్యక్రమానికి ఏపిఎం ఎస్ కలమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర సభ్యులు పసునూరి లక్ష్మి, అల్లే కల్పన, బొమ్మగాని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# కరెంట్ కోత.... రైతు గోస....!

**కరెంట్ ఇచ్చి రైతుల బాధ తీర్చండి**

**రైతు- సామ నరేందర్ రెడ్డి**

**ఆత్మకూరు (ఎం), మార్చి 8 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో కరెంట్ లేక ఎండిపోతున్న పంట పొలాలను చూస్తూ కన్నీరు పెడుతున్న రైతులు. ఈ సందర్భంగా రైతు సామ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమయానికి కరెంట్ లేక నాలుగు ఎకరాల పంట పొలం ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు . కరెంట్ కష్టాలతో రైతన్నలకు చాలా ఇబ్బంది ఆయుతున్నదని ప్రభుత్వం వెంటనే స్పందించి 24 గంటలు కరెంట్ ఇవ్వాలని కోరారు. జెనరేటర్లు పెట్టి నడిపించిన గాని పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఎండా కాలం వచ్చిందని కరెంట్ కోత ఇట్లాగే ఉంటే ఎండిపోయిన పొలాలను చూసుకుంటూ ఏడుపు తప్ప రైతన్నకి మరొకటి లేదని అన్నారు.

రైతన్నలు రాజులు అయితారో కారో తెలియదు గాని అప్పుల బాధతో చావుకు మాత్రం దగ్గర అయితున్నారని అన్నారు. ఎండిపోయిన పంట పొలాలను వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



# దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌చే సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌లో మెరిసిన సాన్వీ సాగర్‌కు ఘన సన్మానం



**దేవరకొండ, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):**
ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ ఎగ్జామ్ ఏఐఎస్ఎస్ఈ ఈ 2026 లో అద్భుత ప్రతిభ కనబరిచిన జాతీయ స్థాయిలో ఉత్తమమైన1393 ర్యాంక్, మ్యాథ్స్ లో 150 /150 సాధించిన సందుపట్ల సాన్వీ సాగర్ ను ఈరోజు వెంకటేశ్వర నగర్, గొడుకొండ్ల (మాల్ కొండాపై) శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కు దేవరకొండ డివిజన్ గోడుకొండ్ల గ్రామానికి జాతీయ స్థాయిలో మెరిసి, తల్లితండ్రులకు మంచి పేరు తెచ్చిన సాన్వీ సాగర్‌ను అభినందించారు. మరియు గోడుకొండ్ల సర్పంచ్ కాశగోని వెంకటయ్య మరియు చింతపల్లి మండలం మాజీ ఎంపీపీ కొండూరు భవానీ పవన్ కుమార్, గుండ్లపల్లి నర్సిరెడ్డి గార్ల చే ఘనంగా సన్మానం చేశారు.



# నూతన వదువరులను ఆశీర్వదించిన కేతావత్ భిల్యా నాయక్



**దేవరకొండ, మార్చి 8 (వార్త వేదిక సూర్య):**
చింతపల్లి మండల పరిధిలోని రాఘవేంద్ర పంక్షన్ హాల్‌లో మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన జబ్బు లక్ష్మయ్య యాదవ్, అంజమ్మ కుమారుడు తిరుపతి యాదవ్-మానస గార్ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు,రాజు నాయక్,వీరయ్య, శ్రీశైలం, సతీష్,కొండల్,భరత్ రెడ్డి,చెన్నక్రిష్ణ రెడ్డి,సైదుల్, రమేష్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్లో మహిళలకి 33% రిజర్వేషన్ తీర్మానం చేయాలి





**నాంపల్లి, మార్చి 8 (వార్త వేదిక సూర్య)**
నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో 116వ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిపి కార్మికులకి తువలతో చిన్న సత్కారం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునిత (ఐద్వా )అఖిలభారత ప్రజాతంత్రం మహిళా సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొరె లలిత మాట్లాడుతూ ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్నీ అవకాశాలు కల్పిస్తాం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్తూనే మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులని ఆశిస్తూ కేంద్ర ప్రభుత్వం నూతన చట్టాలనుతేస్తూ పనిగంటలు ఎనిమిది గంటల పనిమీదనాన్ని 12 గంటల చేయడం దురదృష్టకరమని వారన్నారు. తక్షణమే నూతన చట్టాలను రద్దు చేయాలని పార్లమెంట్లో 33% రిజర్వేషన్లు మహిళలకు కల్పించేలా తీర్మానం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దేశంలో రాష్ట్రంలో ఇంకా మహిళలపై హింస కొనసాగుతా ఉందని ఏదోరకంగా కులం పేరుతో మతం పేరుతో దాడులు హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు మహిళలు అన్ని రంగాల్లో ముందుండి సాధిస్తున్న ఈనాటికి వివక్షతకు గురవుతున్నారు అని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఒకటే అమలు చేసిందని ఇప్పటికైనా మహిళలకు మహాలక్ష్మి పథకం మరియు 25000 ఇవ్వాలని ఈ సందర్భంగా వారు అన్నారు ఇప్పటికైనా మహిళలు పిడికిలి బిగించి పోరుబాట ప్రజా ఉద్యమంలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి విఓఏ సంతోష, జీపి కార్మికులు మరియమ్మ, ఈరమ్మ, సులోచన, పార్వతమ్మ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**దేవరకొండ మార్చి 8 (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేవరకొండ ప్రభుత్వ గవర్నమెంట్ హాస్పిటల్‌లో డాక్టర్ ప్రవళికని మరియు స్టాఫ్ నర్స్‌లను అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంబాలపల్లి వెంకటయ్య మాదిగ మాట్లాడుతూ దేవుడు ప్రతి చోట ఉండలేక అమ్మను సృష్టించాడు అంటారు ఆ దేవుడికి కూడా ఆ అమ్మే జన్మనిచ్చిందని మర్చిపోవద్దు సృష్టికి మూలం, శక్తికి రూపం మహిళ ఆకాశంలో సగం అవకాశంలో సగం ఆర్థిక అభివృద్ధి రాజకీయ అభివృద్ధి సాధించాలని కోరుకుంటూ మహిళా శ్రామికులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు పోతం సహదేవులు మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ్రపల్లి నగేష్ మాదిగ, చందంపేట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు =వనబవర్అఅస్త్ర నగేష్ మాదిగ, విహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు గుడ్డేటి సైదులు, అందుగుల శీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నూతన వదువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్



**దేవరకొండ, మార్చి 8 (వార్త వేదిక సూర్య):**
చందంపేట మండలం పొల్లేపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.అయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల అభ్యున్నతే సమాజ అభివృద్ధికి పునాది

**మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల**



**సికింద్రాబాద్, మార్చి 08(వార్త వేదిక సూర్య)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ నివాసంలో మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన డాక్టర్ సామల హేమ మహిళలు అన్ని రంగాలలో ముందంజలో నిలుస్తున్నారని, వారి అభివృద్ధి ద్వారానే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలకు విద్య, ఆర్థిక స్వావలంబన మరియు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## టియుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు



**సికింద్రాబాద్, మార్చి 08(వార్త వేదిక సూర్య)**

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎఖుఖీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి) అధ్యక్షతన ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుబేదారి నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయ సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నింగి నేలలో సగభాగం అయిన మహిళలు ఏ విషయంలో భయపడకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఉన్నతస్థానం లో ఉండాలని ఆకాంక్షించారు. స్త్రీ విద్యావంతురాలైతే కుటుంబం అన్ని విధాలుగా ఉన్నత స్థాయికి చేరుతుందని మన పాఠశాలల్లోకి వచ్చే బాలికలు ఉన్నతంగా చదివే ఆ విధంగా చూడాలని సమాజంలో అన్ని పరిస్థితులను ఎదుర్కొనే విధంగా తయారుచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధారా గణేష్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు నూతనకంటి బాబు, ప్రధాన కార్యదర్శి దామెర భిక్షపతి, హైదరాబాద్ జిల్లా గౌరవాధ్యక్షురాలు యర్రంశెట్టి స్నేహ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి వెంకటేశ్వరరావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంబల్ల రాజు, ఉపాధ్యాయునిలు జ్యోతి, శ్రీవిద్య, లలితాంబ, మంజుల, దీపికా, కవిత, గీతిక, స్వర్ణలత పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఫౌండేషన్ సేవా కార్యక్రమం



**మోటకొండూరు /వార్తా వేదిక సూర్య:**

యాదాద్రి పూట జడ్జిల్లా మోటకోట మండలం కాటపల్లి గ్రామానికి చెందిన పల్లపు ఇద్దయ్య టీవల మరణించడం చాలా బాధాకరం. ఈ సందర్భంలో వారి కుటుంబానికి ధైర్యం చెప్పుతూ, వారికి కొంతమేర సహాయం చేయాలనే ఉద్దేశంతో స్వామి వివేకానంద ఫౌండేషన్ తరపున 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.







# 14నుండి 15 సంవత్సరాలలోపు బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్

**నల్గొండ టౌన్, మార్చి 8 (వార్త వేదిక సూర్య):**

ఆదివారం ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రిలో బాలికలకు హెచ్‌పివి వాక్సికేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మొదటి దశలో 21 వేల మంది బాలికలను గుర్తించినట్లు తెలిపారు. వారికి తల్లిదండ్రుల సమక్షంలో టీకా వేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల భవిష్యత్తులో వచ్చే సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ద్వార క్యాన్సర్) నుండి రక్షణ పొందవచ్చని చెప్పారు. అర్హులైన బాలికల వివరాలను ఆధార్ కార్డు ఆధారంగా నమోదు చేయడం జరుగుతుందని, టీకా తీసుకున్న వారికి సంబంధిత సర్టిఫికెట్లు కూడా అందజేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమంపై తల్లిదండ్రులు, బాలికలకు అవగాహన కల్పించాలని ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. వ్యాక్సిన్ అందరు ఉపయోగించుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో పిహెచ్ సెంటర్లో వేయించుకోవాలని ప్రైవేట్ సెంటర్లో వెళ్లినచో డబ్బులు ఖర్చు అవుతుందని ప్రభుత్వ ఆస్పత్రి సెంటర్లో ఫ్రీగా ఇవ్వడం దశలవారుగా వ్యాక్సిన్ వేయడం జరుగుతుంది అన్నారు.



అర్హులైన ప్రతి బాలిక ఈ టీకాను తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల బాలికలు ఆరోగ్యంగా ఉంటారు క్యాన్సర్ రాకుండా నివారించ వచ్చు మహిళలు స్ట్రాంగ్‌గా ఉంటే సమాజం



బాగుంటుంది మహిళలు ముందుజాగ్రత్తగా వ్యాక్సిన్ వేసుకోవడం చాలా మంచిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ డిప్యూటీ అధికారి వేణుగోపాల్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపరిడెంట్ నగేష్ ఆర్ ఎమ్ఓ మహేష్. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి. 42 కార్పొరేటర్ నాగలక్ష్మి 41. కార్పొరేటర్ వేణుగోపాల్ రెడ్డి 20 కార్పొరేటర్ అల్లి సుభాష్ డాక్టర్ పుల్లారావు డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు రుణమాఫీని తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి

**మోత్కూరు, మార్చి 08 (వార్త వేదిక సూర్య);**

చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష రుణమాఫీని తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని మండల మండల చేనేత కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఈ మేరకు రుణమాఫీని విడుదల చేయాలని కోరుతూ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చేనేత కార్మికులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని ఏడాదిన్నర క్రిందట నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగిన చేనేత కార్మికుల రాష్ట్ర సభలో కూడా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని నేటికీ ఈ రుణమాఫీ నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రుణమాఫీ కాకపోవడం వల్ల చేనేత కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందు



లు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చేనేత కార్మికుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ పథకం కింద ప్రభుత్వం చెప్పిన మాదిరిగానే డబ్బులు కూడా బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నామని, ఈ డబ్బులు కూడా మూడు రెట్లు నిధులు జమ కావాల్సి ఉన్నప్పటికీ సక్రమంగా జమ కావడంలేదన్నారు. నేనేతరంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నందున చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని, త్రిఫ్ట్ పథకం కింద జమ చేయవలసిన నిధులు వెంటనే విడుదల చేయుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సామేల్‌కు విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించి చేనేత రుణమాఫీ, కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటిని ముఖ్యమంత్రితో చర్చించి త్వరలో పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు చేనేత కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలడుగు మాజీ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు జిల్లా నాందేవ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకట నర్సు, జిల్లా సత్యనారాయణ, శ్రీను, సోమరాజు ,లక్ష్మయ్య, పాలడుగు మాజీ సర్పంచ్ మరి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ భగవంత్ తదితరులు పాల్గొన్నారు.







## శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత

# వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ, మార్చి 8 (వార్త వేదిక సూర్య):**

చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల, వెంకటేశ్వర నగర్ (మాల్) గ్రామంలో నిర్వహించిన శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని,శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు దేవరకొండ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, స్వామి దయా కరుణా కటాక్షాలతో దేవరకొండ శాంతి, సుభిక్షాలతో మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. గ్రామ నాయకులు, వేద పండితులు అందించిన ఆత్మీయ స్వాగతానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గోడుకొండ్ల మాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. పోలేపల్లి రాంనగర్ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ వనమైసమ్మ తల్లి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.















## నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా చైతన్య స్ఫూర్తి

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ సహకారంతో కార్యక్రమం**

**ఆత్మీయ సత్కారాలు, సాంస్కృతిక వేడుకలతో హోరెత్తిన మహిళా దినోత్సవం**

**సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన సేవా భారతి విద్యార్థులు!**

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 08 ( వార్త వేదిక సూర్య ) :**

మహిళలకు గౌరవం లభించిన చోట విజయం వెల్లివిరుస్తుంది. ప్రతి మహిళా ఒక శక్తి స్వరూపం, ఒక స్ఫూర్తి ప్రదాత అని తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ ట్రస్ట్ మాజీ చైర్మన్ కాశీగారి యాదగిరి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ సహకారంతో, నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచాయి. భారతమాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, వందేమాతరం గీతంతో కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళల చేత కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కేవలం పండుగలా కాకుండా, మహిళల్లోని ప్రతిభను వెలికితీసేలా సేవాభారతి విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. చిత్రలేఖన పోటీల ద్వారా చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికితీసి, విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన మహిళలను శాలువా, షీల్డ్‌లతో సత్కరించి, వారి పట్టుదలకు గౌరవాన్ని ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ మాట్లాడుతూ.. మహిళలు ప్రతి రంగంలోనూ ప్రతిభ కనబరుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళా సాధికారతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమార స్వామి, గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళలకు సమాన అవకాశాలు, ప్రోత్సాహం అందించినప్పుడే నవసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆకాంక్షించారు. ఈ వేడుక కేవలం ఒక్క రోజుకే పరిమితం కాకూడదని, ప్రతి రోజూ మహిళా గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



నాయకులు వెంకటేష్, గుమ్మడి కుమార్, రాము యాదవ్, యాదగిరి భాస్కర్, ట్రస్ట్ ప్రతినిధులు రాపోలు సత్యయ్య, దొంత రాజు, సామల యాదయ్య, క్లబ్ సభ్యులు రమేష్ రెడ్డి, హేమలత, స్వప్న, ఆడికే శ్రావణి గుర్రం తిరుపతమ్మ మరియు వందలాది మంది మహిళలు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్



**యాదగిరిగుట్ట, మార్చి 8 ( వార్త వేదిక సూర్య ) :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో, భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వాణి భరత్ గౌడ్, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మలు మాట్లాడుతూ భారతదేశంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు నేటి వరకు పరిష్కారం కావడం లేదని, చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజునే మన భారత ప్రధాని మోడీ గారు గ్యాస్ ధరలను పెంచి మహిళలకు కానుకగా ఇచ్చారని విమర్శించారు. ఈ కార్యక్రమం లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొజ్జ బాలమణి,కొన్నే ముత్తమ్మ, నరసమ్మ, గంగమ్మ,జయమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.






# మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశాం



- మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్నాం
- నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, మార్చి 8 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ మండలంలోని దుబ్బ తండా చింతబావి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొని, ఇంటి యాజమానులకు శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ మండలంలోని గిరిజా నగర్ తండా, యల్లారెడ్డి బావి గ్రామంలో ఉపాధి హామీ పథకం ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరు అయిన 10లక్షల రూపాయల నిధులతో గ్రామ మహిళా సమాఖ్య భవనలను శంకుస్థాపన చేయడం జరిగింది. దేవరకొండ మండలంలోని సూర్య తండా, దుబ్బ తండా, చింత బావి, జిల్లెపల్లి, వెంకట్ తండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. దేవరకొండ మండలంలోని గిరిజా నగర్ తండాలో నూతనంగా నిర్మించబోయే గ్రామ పంచాయతి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోంది. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. పేదల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం ద్వారా అనేక కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతోంది. కొత్త ఇంటిలో లబ్ధిదారులు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే అందిస్తున్నాం. రేషన్ కార్డుల నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు మహిళల పేరుతో అందిస్తున్నాం. సోలార్ విద్యుత్ నుంచి ఆర్టీసీ అద్దె బస్సుల వరకు మహిళలను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహిస్తున్నాం. ఉపాధి హామీ పథకం ఎన్ ఆర్ ఈజీఎస్ కింద మంజూరైన 10 లక్షల రూపాయల నిధులతో గ్రామ సమాఖ్య (వి వో ) భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహిళా సంఘాల బలోపేతానికి ఈ వి ఓ భవనం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో ఈ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు వేగవంతమైన పారదర్శక సేవలను అందించడంపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం దృష్టి సారించింది వారి ఆలోచనలకు అనుగుణంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలోని కార్యక్రమాలను అధికారులు విజయవంతం చేసేందుకు అంకిత భావంతో పని చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, డి ఎల్ పి ఓ శంకర్ నాయక్,డి ఇ నాగేష్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ పార్వతి, ఏ ఇ లు,మహిళా సంఘాల నాయకురాలు, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# మహేశ్వరంలో నాగచైతన్య బ్యాంబు మర్చంట్ ప్రారంభం

**ప్రారంభించిన మేస్త్రీ యూనియన్ అధ్యక్షుడు స్వర్ణ గంటి చంద్రయ్య, మాస్టర్ దానప్ప గారి నాగచైతన్య**

**మహేశ్వరం మార్చ్ 8 వార్త వేదిక సూర్య** మహేశ్వరం మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ ఎదురుగా నాగచైతన్య బ్యాంబు మర్చంట్ మేస్త్రి యూనియన్ అధ్యక్షులు చంద్రయ్య, ప్రారంభించిరు, ప్రొపెరేట్ దానప్ప గారి యాదగిరిని అభినందించారు, మేస్త్రిగా పనిచేస్తున్న యాదగిరి, మాలో ఒకడు అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు, యాదగిరి అంచలంచెలుగా ఎదుగుతూ మరింత అభివృద్ధి చెందాలని కోరారు, అనంతరం ప్రోపరేటర్ యాదగిరి మాట్లాడుతూ మేస్త్రీలకు ఇంటి యజమానులకు అనుకూలంగా మావద్ద అన్ని రకముల తడుకలు, సర్వే కర్రలు, బొంగు కర్రలు, స్టాండ్లు, లభించనున్నాయి, అన్ని రకములైన పందిరిలు వేయగలము, అని ప్రోపరేటర్ గానప్ప గారి యాదగిరి, తెలిపారు. ఆర్డర్లపై గోవా కట్టెలు తడకలు బొంగు కర్రలు సప్లై చేయబడును అందరికీ అందుబాటులో ఉండే ధరలకు సప్లై చేయబ డును మావద్ద కొబ్బరి బొండం లభించును నాగచైతన్య బ్యాంబు మర్చంట్ ను ప్రారంభోత్సవంలో పాల్గొన్న అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు నాలుగో వార్డ్ మెంబర్ స్వర్ణకంటి సంజీవ, దండు పెంటయ్య, రవి,రమేష్, కటికల శంకర్, స్వామి, లక్ష్మయ్య, ప్రకాష్, మహేందర్, రవి, లక్ష్మయ్య, నరేష్, పవన్, శ్రీకాంత్, నాగ చైతన్య, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో యజ్ఞ శాల నిర్మాణానికి కృషి చేస్తాం

**సుద్దాల ప్రభాకర్ తేజ, సుద్దాల సుధాకర్ తేజ..**



**గుండాల వార్తవేదిక సూర్య మార్చి ఆదివారం 08 :** సుద్దాల గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో యజ్ఞశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సుద్దాల ప్రభాకర్ తేజ మరియు సుధాకర్ తేజ పాల్గొని యజ్ఞశాల నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని పరిశీలించారు. దేవాలయ అభివృద్ధి మరియు భక్తులకు మరింత సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. యజ్ఞశాల నిర్మాణానికి సుమారు రూ. 1,80,000 వరకు వ్యయం అవుతుందని అంచనా వేయగా, ఆ మొత్తాన్ని భరించేందుకు సుద్దాల ప్రభాకర్ తేజ మరియు సుధాకర్ తేజ ముందుకు రావడం విశేషంగా నిలిచింది. దేవాలయ అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా సహాయం చేయడం పట్ల గ్రామస్థులు మరియు భక్తులు వారిని అభినందిస్తున్నారు. త్వరలో యజ్ఞశాల నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన మరియు భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ శుభకార్యానికి సంబంధించిన తేదీ మరియు సమయాన్ని వాట్సాప్ ద్వారా గ్రామ పెద్దలకు, భజన భక్తులకు మరియు గ్రామంలోని ప్రతి ఒక్కరికీ తెలియజేస్తామని నిర్వాహకులు వెల్లడించారు. గ్రామ దేవాలయం అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని, భూమి పూజ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. దేవాలయంలో యజ్ఞశాల నిర్మాణం పూర్తయిన తర్వాత భక్తులకు పూజలు, హోమాలు మరియు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపొందుతుందని గ్రామ పెద్దలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేద పండితులు వేపా నర్సింహా మూర్తి,ఆలయ భక్త మండలి సభ్యులు కొత్తపల్లి కృష్ణమూర్తి,బత్తిని ఐలయ్య గౌడ్,జగన్మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా దినోత్సవం

**మహిళా ఆరోగ్య సంక్షేమ కోసం క్యాన్సర్, హెచ్ఐవి వ్యాక్సిన్ ప్రారంభించిన మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**



**మహేశ్వరం మార్చ్ 8 వార్త వేదిక సూర్య** గ్రామపంచాయతీ మహేశ్వరం మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్ నందు భారత ప్రభుత్వం మహిళల ఆరోగ్యం వారి సంక్షేమం కోసం గర్భాశయ క్యాన్సర్ నివారించడానికి ఉచిత హెచ్ పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ప్రారంభించరు. ఈ కార్యక్రమములో సర్పంచ్ మునగపాటి నవీన్, మాట్లాడుతూ భారత ప్రభుత్వం తీసుకొచ్చిన ఇట్టి కార్యక్రమం మహిళలకు ఆరోగ్య విషయములో గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఒక వరం లాంటిదని, అందువలన గర్భాశయ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు బాలికలు అందరు హెచ్‌పివి టీకా తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ వ్యాక్సిన్ ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రాల పిహెచ్ఎస్సి సెంటర్ యందు ఈ కార్యక్రమం 3 నెలల పాటు కొనసాగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ జోరల రమేష్, వార్డు సభ్యులు టింగ్లికర్ బేబీ, పొల్కంసునీత,అవులకడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ,కదామోని స్వాతి, వత్తుల శాలిని, కాకీ పరమేష్, దిద్దెల శ్రీశైలం,ఆకులవీరిబాబు,సున్నం స్వప్న , జటావత్ రుకేష్ రెవెల్లె చంద్రమౌళి, ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్, సిహెచ్ ఇంచార్జ్ సిద్ధిక్ ,పీహెచ్ మెడికల్ ఆఫీసర్స్,పీహెచ్ స్టాఫ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**ఖాళీ గ్యాస్ సిలిండర్ తో పి.ఓ.డబ్ల్యూ - సీపీఐ (యం-యల్)న్యూడెమోక్రసీ నిరసన**




**నల్లగొండ బ్యూరో, మార్చి 8 (వార్తా వేదిక సూర్య)** కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం సామాన్యులపై ధరల భారాన్ని, మరోవైపు పన్నుల భారాన్ని మోపి జేబులు కొల్లగొడుతుందని ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనసూయ, సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డేవిడ్ కుమార్ లు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని నకిరేకల్ పట్టణంలో ఖాళీ సిలిండర్ తో పి.ఓ.డబ్ల్యూ ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గృహ వినియోగ యల్.పీ.జీ సిలిండర్లపై రూ. 60, కమర్షియల్ సిలిండర్లపై రూ. 115 పెంచడం పేదల జీవితాలపై ఆర్థిక దాడి చేయడమేనని అన్నారు. యుద్ధాల పేరుతో నిత్యావసర ధరలు పెంచుకుంటూ పోతే, పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితి కుదేలవుతుందని మండిపడ్డారు. సామ్రాజ్యవాద, పెట్టుబడి దేశాలు ప్రపంచ మార్కెట్ విస్తరణ కోసం, అయిల్ నిక్షేపాలు, కనిజ, సహజ వనరుల దోపిడి కోసం చిన్నదేశాలపై అత్యంత క్రూరంగా వైమానిక దాడులు చేస్తూ ప్రపంచ శాంతికి విఘాతం చేస్తుంటే భారత ప్రధాని యుద్ధాల నివాళులు నోరువిప్పక పోవడం అసమర్ధతకు నిదర్శనం అన్నారు. సామ్రాజ్య వాద దేశాల మధ్య యుద్ధాల ప్రభావం ఆర్థిక వ్యవస్థను విద్వాంసం చేస్తుందని, పకృతి సహజ వనరులను కోల్పోతామని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పన్నెండేళ్లలో ఇప్పటికే అనేకసార్లు గ్యాస్, ఆయిల్ ధరలు పెంచిందని మండిపడ్డారు. మళ్ళీ వినియోగదారులపై అధికంగా గ్యాస్ ధరలు పెంచుతున్నారని అన్నారు. దేశ ప్రజలపై అధిక భారాలను మోపాలనే మోడీ ప్రభుత్వ ఆలోచనను వెనక్కి తీసుకొని పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని అన్నారు. దేశభక్తి అంటే ప్రజల ఆస్తులను లూటి చేయడం కాదని, ప్రజల ఆర్థిక అభివృద్ధిని సాధించడం అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా కోశాధికారి గజ్జి రవి, ఐ.ఎఫ్.టీ.యూ జిల్లా అధ్యక్షులు బొంగరాల నర్సింహా, పి.ఓ.డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు సిలువేరు సునీత, ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్రమ్మ,జిల్లా నాయకులు రావుల తారమ్మా, వేముల చైతన్య, పుట్ట కళమ్మ, యం. చైతన్య, మామిడోజు నాగమణి, బి. జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సంఘటిత పోరాటాలకు సంకేతం

**ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు పాలడుగు ప్రభావతి**




**నల్లగొండ బ్యూరో, మార్చి 8 (వార్తా వేదిక సూర్య )** అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా, సిఐటియు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, వ్యకస, యూటీఎఫ్ ఆధ్వర్యంలో నల్గొండలోని యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఐద్వా, ఎస్ఎఫ్ఐ నాయకులు తుమ్మల పద్మ, కుంచెం కావ్య, శ్రీవాణి అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం అనేది కేవలం శుభాకాంక్షలు, బహుమతులతో ముగిసే రోజు కాదని, ఇది కార్మిక మహిళల చరిత్రలో రక్తం, చెమట, ధైర్యం, తెగువతో చెక్కబడిన పోరాట దినమని అన్నారు. మహిళలపై జరుగుతున్న శ్రమ దోపిడికి వ్యతిరేకంగా, సమాన హక్కుల కోసం, రాజకీయ హక్కుల సాధన కోసం వీధుల్లోకి వచ్చి పోరాడిన మహిళల త్యాగాలను స్మరించుకునే రోజు ఇదని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఫాసిస్టు ధోరణులు పెరుగుతున్న నేపథ్యంలో మహిళా ఉద్యమాలు మరింత బలంగా రావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ పేద మహిళల జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తూ మహిళల జీవనాధారాన్ని దెబ్బతీస్తోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక, రైతు, ప్రజా ఉద్యమాల్లో మహిళలు కీలక పాత్ర పోషించారని, అదే స్ఫూర్తితో మహిళా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై మహిళలు పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. కార్మిక కర్షక హక్కుల కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అమరుల త్యాగ ఫలితమే నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని మహిళా లను రెండవ పౌరురాలుగా చూస్తున్నారని అన్నారు. నేడు దేశంలో శ్రమకు తగ్గ ఫలితం రావడంలేదని అన్నారు. సమాన పని చేసినప్పటికీ వేతనాల వ్యత్యాసాన్ని తప్పుపట్టారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, ఐద్వా జిల్లా నాయకురాలు జిట్టా సరోజ, కొండ అనురాధ, భూలక్ష్మి, చెనబోయిన నాగమణి, సుల్తానా, గోలి వెంకటమ్మ, బహిరోజు ఇందిరా, మంజుల, పుష్ప, గుండాల నరేష్, కిరణ్, అవుటా రవీందర్, స్పందన, కీర్తన, షాలిని, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ ధర తగ్గించాలని నిరసన




**సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తూ గృహ వినియోగ వంట గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని, సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని బస్టాండ్ ఎదురుగా వంట గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గోశిక కరుణాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తూ గృహ వినియోగ వంటగ్యాస్ సిలిండర్ ధరను 60 రూపాయలు కమర్షియల్ సిలిండర్ ధరను 115 రూపాయలు పెంచడం పేద మధ్య, తరగతి కుటుంబాలకు అదనపు భారమవుతుందని అన్నారు, ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ఒకవైపు అమెరికా సామ్రాజ్యవాద పొగడల వల్ల మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీస్తుంటే పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగి ఇప్పుడు గ్యాస్ ధర పెంచడం ప్రజల కు అదనపు భారమని అన్నారు. దేశ సంపదను అంబానీ, ఆదాని, వంటి కార్పొరేట్లకు ధారా దత్తం చేస్తూ పేద ప్రజలపై అదనపు భారాలు విధించే కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని అన్నారు. తక్షణమే పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని, నిత్యవసర వస్తువుల ధరలను అదుపుకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, ఎండి ఖయ్యూం, కందగట్ల ఆనంద్, తూర్పునూరి మల్లేశం, బోయ యాదయ్య, కల్వకుంట్ల శివ, దాసరి ప్రకాష్, బా వండ్లపల్లి స్వామి ,బత్తుల నవీన్, యాదయ్య, రాజు, ఎండి హర్ష బేగం, పాల్గొనడం జరిగింది.







# స్వర్ణ గిరి దేవాలయంలో ప్రత్యేక పూజలు పూజ దృశ్యాలు



**హైదరాబాద్, మార్చి 8 (వార్తా వేదిక సూర్య)**
కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.
సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది.
ఈరోజు 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.
ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.



# గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్పీవీ వ్యాక్సిన్ పంపిణీ

## డాక్టర్ లలితా దేవి

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 08 (వార్త వేదిక సూర్య) :**
గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతోంది.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిధిలో నిర్వహించిన వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో డాక్టర్ లలితా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలకు గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ, హెచ్పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే ప్రమాదాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ రాజు, డాక్టర్ రేఖ, డాక్టర్ శేబ, డాక్టర్ విజయపూర్ నగర్, ఎడ్యుకేటర్ కేశవులు, సురేఖ, నరేష్ కుమార్, రహీం, హరీష్, మధు బాబు, ప్రేమ్ కుమార్, కిరణ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పలు పాఠశాలలకు చెందిన బాలికలు కూడా ఈ వ్యాక్సిన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# స్త్రీ మూర్తులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు సర్పంచ్ నవీన్



**మహేశ్వరం మార్చ్ 8వార్త వేదిక సూర్య**
మహేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఆధ్వర్యములో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని , మహిళా లను ఘనంగా సన్మానించి, మహిళలందరి తో కలిసి కేక్ కట్ చేసి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు,. ఈ కార్యక్రమములో సర్పంచ్ మునగపాటి నవీన్, మాట్లాడుతూ మహిళలు లేనిదే సృష్టి లేదు ప్రతి మహిళ తన కుటుంబం కోసం అహర్నిశలు కృషి చేస్తూ తన తమ జీవితాలను తమయొక్క చిన్న చిన్న సంతోషాలను కూడా త్యాగం చేస్తూ తమ కుటుంబం కోసం పాటుపడుతుంది. అందుకే మహిళలు ఇంటికి దీపం ఇల్లాలు నానుడి ఉందని తెలిపినారు . అందువలన అందరం మహిళలను గౌరవించి ,కాపాడుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ జోరల రమేష్, మాజీ వైస్ ఎంపీపీ మునగపాటి స్వప్న నవీన్ ,మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం,వార్డు సభ్యులు టింగ్లికర్ బేబీ , పొల్కంసునీత,అవులకడి కిష్టమ్మ , స్వర్ణగంటి సంజీవ ,షేక్ అజమ్ , కాడమోని స్వాతి,వత్తుల శాలిని,కాకి పరమేష్,దిద్దెల శ్రీశైలం,ఆకుల వీరబాబు,సున్నం స్వప్న , జటావత్ రుకేష్, రెవెల్లె చంద్రమౌళి, నాయకులు కర్రోళ్ళ చంద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,కావలి చంద్రయ్య పంచాయతీ కార్యదర్శి సుజాత , గ్రామ పంచాయతీ సిబ్బంది ,మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఆరంఘర్ బస్‌స్టాప్‌లో 'అమ్మ పాల కేంద్రం' ప్రారంభం

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా
## బాలింతలకు కానుక
## ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్







**మైలర్ దేవ్ పల్లి, మర్చి 08 ( వార్త వేదిక సూర్య ) :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఆరంఘర్ బస్‌స్టాప్ వద్ద బాలింతల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తల్లిపాల కేంద్రాన్ని ఆదివారం ఘనంగా ప్రారం భించారు. రంగారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. బస్సుల కోసం వేచి చూసే సమయంలో చంటిపిల్లలకు పాలు ఇచ్చేందుకు తల్లులు పడుతున్న ఇబ్బందులను గమనించి, మహిళా శిశు సంక్షేమ శాఖ ఈ ప్రత్యేక గదిని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం నాడే ఇలాంటి గొప్ప సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో తల్లులకు ఆత్మగౌరవాన్ని, ప్రైవసీని కల్పించడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ప్రయాణ ప్రాంతాల్లో ఇలాంటి వినూత్న ఏర్పాట్లు చేసినందుకు స్థానిక మహిళలు మరియు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ కవిత ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు బాలింతలు పాల్గొన్నారు.











# గర్భ శ్రేయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి టీకా మహిళల ఆరోగ్యాన్ని కాపాడుతుంది

## మున్సిపల్ చైర్మన్
## మోగుదాల పావని రమేష్ గౌడ్







**చౌటుప్పల్ మార్చి 8 వార్తా వేదిక సూర్య**
14 సంవత్సరాలు నిండిన బాలికలకు మహిళలకు హెచ్‌పివి టీకా మహిళల ఆరోగ్యాన్ని ఎంతో కాపాడుతుందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్. కాటం రాజు పర్యవేక్షణలో గర్భశయ కాన్సర్ నివారణ హెచ్ పి వి టీకా కార్యక్రమం మోగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ గర్భా శ్రేయ క్యాన్సర్ నివారణకు హెచ్పీవీ వి టీకా ఎంతో ఆరోగ్యానికి రక్షణగా ఉండి కాపాడుతుందన్నారు. భవిష్యత్ తరాల వారికి ఆరోగ్యానికి ఈ టీకా ఎంతో ద్రోహదా పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో యశోద, 20వ వార్డ్ కౌన్సిలర్ హన్ను బాయ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్,మరియు స్థానిక నాయకులు, గైనకాలజిస్ట్ డా. విజయలక్ష్మి , పీడియాట్రిక్ డా. అజీమా,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## చౌటుప్పల్ మున్సిపాలిటీ 3వ వార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం



**చౌటుప్పల్ ,మార్చి 08 ( వార్త వేదిక సూర్య) :** చౌటుప్పల్ మున్సిపాలిటీ 3వ వార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సమాజ నిర్మాణంలో స్ఫూర్తిదాయక పాత్ర పోషిస్తున్న మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ 3వ వార్డు కౌన్సిలర్ కార్యాలయం వద్ద కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందికి, మున్సిపల్ సిబ్బందికి, అంగన్ వాడి సిబ్బందికి, గ్రామ మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.,ఈ కార్యక్రమంలో 3వ వార్డు అధ్యక్షులు ఎర్రగోని లింగస్వామి యాదవ్, మాజీ కౌన్సిలర్ బండమీది మల్లేష్, మాజీ సర్పంచ్ ఊదరి నర్సింహా, పర్నే శివా రెడ్డి, మాందోరి సురేష్, బండమీది వెంకటేష్, తోర్పునూరి శ్రీకాంత్, బాతరాజు యాదయ్య, బోసి శంకర్, ఎర్రగోని నవీన్ యాదవ్, బాతరాజు అంజయ్య, ముత్యాల మహేష్, బాతరాజు శివ, ఎస్.కె అక్బర్, తిరుపాల శ్రీకాంత్, కొమ్ము ప్రేమెందర్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.,

## ఉగాది కవి సమ్మేళనానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన జిల్లా రచయితల సంఘం



**(యాదాద్రి భువనగిరి బ్యూరో), మార్చి 8 వార్తావేదిక సూర్య :** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఈనెల 19న జిల్లా రచయితల సంఘం, సాహిత్య సంఘాల, మామిడాల ఫౌండేషన్, సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనా కార్యక్రమాలు జిల్లాస్థాయిలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పోరెడ్డి రంగయ్య ఆధ్వర్యంలో ఆహ్వానించారు. వారితో పాటు మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ లతోపాటు కవులను, పండితులను, సాహితీ వ్యక్తులను ఆహ్వానిచ్చినట్లు పేర్కొన్నారు. ఉగాదినాడు జరిగే కవి సమ్మేళనం సాహితీ కార్యక్రమాల్లో కవులు, సాహితీ ప్రియులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని మామిడాల ఫౌండేషన్ చైర్మన్ మామిడాల చంద్రశేఖర్ కోరారు. ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పోరెడ్డి రంగయ్య తో పాటు, ఫౌండేషన్ చైర్మన్ మామిడాల చంద్రశేఖర్, గౌరవ సలహాదారులు రిటైర్డ్ ఆర్టీసీ డి ఎం రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## స్వాతి నక్షత్రం సందర్భంగా కూచిపూడి నృత్యం చేస్తూ స్వామి వారి గిరిప్రదక్షిణ





**యాదగిరిగుట్ట, మార్చి 08 ( వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ఆదివారం హైదరాబాదుకు చెందిన 12 ఏళ్ల వైష్ణోదేవి కొండ చుట్టూ 3 కిమీల మేర కూచిపూడి నృత్య ప్రదర్శనతో భక్తి--కళల సమ్మేళనంతో గిరి ప్రదక్షిణ చేసింది. స్వాతి నక్షత్రం స్వామివారికి అత్యంత పవిత్రమైనదిగా భావిస్తూ వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకొని గిరి ప్రదక్షిణ చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి వైష్ణో దేవి మొత్తం 3 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణ మార్గమంతా నిరంతరంగా కూచిపూడి నృత్యం చేస్తూ భక్తులను ఆకట్టుకుంది. గిరి ప్రదక్షిణలో పాల్గొన్న వేలాది మంది భక్తులు ఆమె అద్భుత నృత్యాన్ని ఆసక్తిగా వీక్షించి ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఆలయ ఈఓ జె.భవానీ శంకర్, అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అభినందిస్తూ ఆధ్యాత్మిక ప్రదేశాల్లో భారతీయ సాంప్రదాయ కళలను ప్రోత్సహించడం మంచి ప్రయత్నమని కొనియాడారు. ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనను జ్యోతి కళాక్షేత్రం స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైష్ణో దేవి గత ఐదేళ్లుగా తన గురువు జ్యోతి రెడ్డి మార్గదర్శకత్వంలో కూచిపూడి నృత్యాన్ని అభ్యసిస్తోంది. ఈ సందర్భంగా గురువు జ్యోతిరెడ్డి మాట్లాడుతూ "గురువుగా ఈ రోజు నాకు ఎంతో గర్వంగా మరియు ఆనందంగా ఉంది. వైష్ణో దేవి ఐదేళ్లుగా నా వద్ద కూచిపూడి నేర్చుకుంటోంది. ఆమె క్రమశిక్షణ, అంకితభావం ఎంతో ప్రశంసనీయ-ంమైనవి. చిన్న వయస్సులోనే బాధ్యత, సంస్కారం మరియు మంచి ప్రవర్తనను అలవరుచుకుంది. ఆమె మంచి నర్తకిగా మాత్రమే కాకుండా మంచి మనిషిగా కూడా ఎదుగుతోంది. ఆలయంలో ఈ రోజు చేసిన ప్రదర్శన ఆమె ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి. భవిష్యత్తులో కూడా ఆమె మా నృత్య సంప్రదాయానికి గౌరవం తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ నృత్య ప్రదర్శన వైష్ణో దేవికి ఒక ఆధ్యాత్మిక సమర్పణగా నిలిచింది. తన తాతమ్మల 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి ఆరోగ్యం మరియు ఆనందం కోసం స్వామివారి ఆశీర్వాదాలు కోరుతూ ఈ గిరి ప్రదక్షిణలో నృత్యం చేసింది. ఈ సందర్భంగా పి. శ్రీ వైష్ణో దేవి మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ సమయంలో నృత్యం చేయడం నాకు చాలా ప్రత్యేకమైన మరియు ఆధ్యాత్మిక అనుభూతి. నా తాతమ్మల ఆరోగ్యం కోసం మరియు స్వామివారి ఆశీర్వాదాల కోసం ఈ నృత్యాన్ని సమర్పించాను. వేలాది మంది భక్తుల మధ్య నృత్యం చేయడం మరింత ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు.

## స్వర్ణగిరిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**▸▸ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఈఓ అమర్నాథ్**



**(యాదాద్రి భువనగిరి బ్యూరో), మార్చి 8 వార్తా వేదిక సూర్య :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల తిరుపతి దేవస్థానం స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆలయ ఈవో అమర్నాథ్, సిపిఆర్ఓ సాయిబాబా, హెచ్ ఆర్ మూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వర్ణగిరి దేవస్థానంలో పనిచేస్తున్న మహిళ మనులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమితో పాటు సమస్త ప్రకృతిని స్త్రీ మూర్తిగా ఆరాధిస్తూ గౌరవిస్తారు. మన భారతీయులు మాతృ దేవోభవ అని దైవంగా పూజిస్తాం. మహిళలకు సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే వారు రాణించని రంగం అంటూ ఉండదంటే అతిశయక్తి కాదు. తల్లిగా గృహిణిగా ఆమె అందించే సేవలు అమూల్యమైనవి వెల కట్టలేనివని , స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టి జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు. మహిళ అంటే కేవలం ప్రేమ సహనం త్యాగమే కాదు. అన్ని రంగాలలో నాణ్యత సామర్థ్యమే తోపాటు స్వశక్తితో సాధికారత సమానత్వం సాధిస్తూ అన్ని రంగాలలో తమ ఉనికిని చాటుతూ సమాజ ప్రగతిలో భాగస్వాములవుతున్నారని తెలిపారు.

## స్వామి వారికి ప్రసాదాల విక్రయ ఈ - టికెట్ పరికరాలు బహుకరణ




**యాదగిరిగుట్ట, మార్చి 8 ( వార్త వేదిక సూర్య ) :** భక్తులు,స్వామి వారిని దర్శించుకున్న తరువాత స్వామి వారి ప్రసాదాల విక్రయం వద్ద చాలా ఇబ్బందులు పడుతున్నారు. దాని యొక్క సమస్యను అరికట్టెందుకు బ్యాంకు ఆఫ్ ఇండియా వారు సుమారు ఐదు లక్షల విలువగల ఈ– టికెట్ విక్రయ మెషిన్స్ ను దేవస్థానం వారికి బహుకరించారు. ఇలాంటి ఐదు పరికరాలను బ్యాంకు ఆఫ్ ఇండియా సౌత్ జోన్ జనరల్ మేనేజర్ శ్రీ వాత్సవ స్వామి వారికి బహుకరించారు. ఈ కార్యక్రమం లో దేవస్థాన సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ గురుకుల పాఠశాల సర్వేలులో ఎం.జి.రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ స్కాలర్ షిప్ మహోత్సవం

**చౌటుప్పల్ , మార్చి 08 ( వార్త వేదిక సూర్య) :** తెలంగాణ గురుకుల పాఠశాల, దివంగత మాదిరెడ్డి గణపతి రెడ్డి గారి ఆశ యాలను నిజం చేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యా ర్థులకు అండగా నిలవడమే లక్ష్యంగా ఎం.జి. రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ పంపిణీ కార్యక్రమం, యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం, సర్వేలు, గ్రామంలో గురుకుల పాఠశాల లో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీమతి మాదిరెడ్డి సుమనా రెడ్డి గారు మాట్లాడుతూ "నా భర్త గణపతి రెడ్డి గారు ఈ పాఠశాల నుండే చదువుకుని గొప్ప స్థాయికి ఎదిగారు. 'విద్యే పేదరికాన్ని జయించే ఆయుధం' అని ఆయన బలంగా నమ్మేవారు. ఆయన







ఆశయాలను కొనసాగిస్తూ, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ విద్యార్థి చదువు ఆగిపోకూడదనే ఉద్దేశంతోనే ఈ స్కాలర్షిప్‌లను అందజేస్తున్నాం" అని భావోద్వేగంతో పేర్కొన్నారు. విజేతల వివరాలు (నగదు పురస్కారాలు)అత్యంత పారదర్శకంగా నిర్వహించిన రాత పరీక్ష మరియు విద్యా ప్రతిభ ఆధారంగా విజేతలను ఎంపిక చేశారు.వీరితో పాటు ప్రతిభ కనబరిచిన మరో 9 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా ఒక్కొక్కరికి ₹1,000/- చొప్పున అందజేసి సత్కరించారు.పాల్గొన్న ప్రముఖులుఈ కార్య క్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మాధవ రెడ్డి (అమెరికా), మురళీధర్ (కెనడా), మరియు రాధిక గార్ల చొరవతో ఏర్పాటు చేసిన ఈ సభలో పలువురు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. :ట్రస్ట్ ఒ అలుమ్ని బృందం: ఎన్. పురుషోత్తం రెడ్డి (అలుమ్ని ట్రెజరర్), బద్రి, ఎం. ప్రవీణ్.పాఠశాల ఉపాధ్యాయ బృందం: కె. కవిత,ఎ. అశోక్ (డిప్యూటీ వార్డెన్)బి. సైదులు,యు.కె. మానస (ఆర్ట్స్ టీచర్)ముగింపుట్రస్ట్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమంలో సర్వేల్, విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిచ్చింది. భవిష్యత్తులో మరిన్ని విద్యా, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ట్రస్ట్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. విద్య ద్వారా సాధికారత సాధ్యమని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది.ర్యాంక్ విద్యార్థి పేరు పురస్కారంప్రథమ బహుమతి బి. హరిప్రసాద్ ₹25,000/–ద్వితీయ బహుమతి మూడవత్ తరుణ్ ₹15,000/–తృతీయ బహుమతి ఎన్. దిలీప్ కుమార్ ₹10,000/- ఇచ్చారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



వలిగొండ, మార్చి 8 ( వార్త వేదిక సూర్య ) : వలిగొండ పట్టణ కేంద్రంలో మైనార్టీ జిల్లా నాయకుడు మహమ్మద్ అబ్దుల్ రవుఫ్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ఈ మాసంలో ప్రతి ఒక్కరు ఉపవాసంతో అల్లాహ్ ను ప్రార్థిస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ముస్లిం మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అర్థికాబివృద్ది లక్ష్యంగా ఎదగాలి



మోత్కూరు, మార్చి 08 (వార్త వేదిక సూర్య ): మహిళలు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ఎదిగే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండలంలోని పనకబండ గ్రామ సర్పంచ్ లోతుకుంట రేణుక , పంచాయతీ కార్యదర్శి స్వాతి లు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ సందర్భంగా పనకబండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు ఓర్సు సుజాత, పొన్నెబోయిన నాగమ్మ, బోటిక స్వాతి, లోతుకుంట నాగమ్మ పాల్గొన్నారు.

## ప్రజా పాలన -ప్రగతి పాలన

- గ్రామ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు పోతున్న 'సర్పంచ్ 'ర్యాకల సంతోష శ్రీనివాస్





(యాదాద్రి భువనగిరి బ్యూరో), మార్చి 8 వార్తా వేదిక సూర్య : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ప్రజా పాలన -ప్రగతి పాలన, 99రోజుల ప్రణాళిక, ప్రభుత్వ కార్యక్రమం లో భాగంగా ఆదివారం నాడు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి తడి చెత్త -పొడి చెత్త సేకరణ, ప్లాస్టిక్ నిషేధం, పరిసరాల పరిశుభ్రత,తదితర విషయాల పట్ల గ్రామ ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సామజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, ఉప సర్పంచ్ వరిగంటి క్రిష్ణ, పంచాయతీ కార్యదర్శి నరేందర్, వార్డు సభ్యులు పల్లెపాటి క్రిష్ణ, మహ్మద్ గాలిబీ, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి, బీట్కూరి మహేష్, వరిగంటి మానస, ఎఫ్ ఏ రామస్వామి,ఆశ, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, మార్చి 8 ( వార్త వేదిక సూర్య ) :యాదగిరిగుట్ట మండలం రామాజిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పాల్గొన్నారు.రామాజిపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులు కోల మాధవి -- మల్లేష్ గౌడ్ దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాన్ని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తమకు, ప్రభుత్వం కల్పించిన ఈ ఇంటి కల నిజం కావడంతో ఎంతో ఆనందంగా ఉందని, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ...ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. ఇల్లు లేని పేదలకు గౌరవప్రదమైన జీవితం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు.





## శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ



వలిగొండ, మార్చి 8 (వార్తా వేదిక సూర్య) :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోఉన్న మాందాపురం గ్రామములో వైభావంగా 18,వార్షికోత్సవంలో భాగంగా డప్పు చెప్పులతో, మహిళాకోలాటలతో వేద పండితుల వేద మంత్రాలతో దేవాలయ నిర్మాణ దాతలు సోలిపురం ప్రభాకర్ రెడ్డి యూఎస్ఏ సోలిపురం వెంకటరెడ్డి డాక్టర్ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మరియు ఎక్స్ జెడ్పిటిసి క కుసంగి రాములు గ్రామం పంచాయతీ పాలకమండలి సమక్షంలో. గ్రామంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ ఆంజనేయ స్వామి నవగ్రహ నాగేంద్ర స్వామి ఆలయ సముదాయంలో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినారు. స్వామివారికి పట్టు వస్త్రాలు గుడి నిర్మాణ దాతలు సోలిపురం వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు సమర్పించినారు.అధిక సంఖ్యలో మహిళలు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించినారు. సోలిపురం బంధుమిత్రులు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి, సోలిపురం రాంరెడ్డి, సోలిపురం ఉపేందర్ రెడ్డి, జిల్లా నాయకులు వాకిటి అనంతరెడ్డి పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు. మీడియాతో పెద్దలు మాట్లాడుతూ.20 వార్షికోత్సవంలో శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామిని ఆహ్వానిస్తామని, స్థలం ఏర్పాటు చేసి శివపార్వతుల గుడి నిర్మాణం చేపడతామని, మీడియా ద్వారా మాట్లాడినారు.

## ఎస్సై తేజం రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలయిక రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జై గౌడ్ ఉద్యమ నాయకులు దంతురి శ్రీనివాస్ గౌడ్

గుండాల, మార్చి 8 వార్తా వేదిక సూర్య : గుండాల మండల ఎస్సై ఏం తేజం రెడ్డి ని గుండాల పి ఎస్ పరిధిలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఎస్సై ఎమ్ తేజం రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ శాఖ కిలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రాంతంలోని శాంతి భద్రతల పరిస్థితులు, గ్రామాల్లో ప్రజలకు ఎదురవుతున్న కొన్ని సమస్యల గురించి చర్చించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ^కుండా పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా పనిచేస్తుందని ఎస్సై తేజం రెడ్డి తెలిపారు.అలాగే ప్రజలు కూడా చట్టాలను గౌరవిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని, గ్రామాల్లో ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో పరస్పర అభిప్రాయాలు పంచుకుంటూ సమాజంలో శాంతి భద్రతలు కాపాడేందుకు కలిసి పనిచేయాలని ఎస్సై తేజం రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విలేకర్ అంబాదాస్,దంతురి శ్రీనివాస్ గౌడ్,సాయి అంకిత్,పాల్గొన్నారు.



# బృందావన్ కాల్వకు నోచుకోని మరమ్మతులు

- దశాబ్దాలుగా పరిశీలనలకే పరిమితం
- ప్రతిపాదనలు తప్పా, ఆచరణంలో లేకపాయే
- ఈ వేసవికాలంలో.నైన పనులు చేపట్టాలని స్థానికులు డిమాండ్

మోత్కూరు, మార్చి 08 (వార్త వేదిక సూర్య ): మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని 1,2,9 వ వార్డులలోని నివాస గృహాల మధ్యలో ఉన్న బృందావన్ కాల్వ కి దశాబ్దకాలంగా ఏలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో కాల్వకి సంబంధించిన తూములు, సైడ్ వాల్ లు పూర్తి స్థాయిలో దెబ్బతినడంతో పాటు కాల్వలో పూర్తి స్థాయిలో కంప చెట్లు పెరిగిపోయి వర్షాకాలంలో ఈ బృందావన్ కాల్వ నీళ్లు కాస్తా సమీప ఇండ్లలోకి వరద నీరు చేరుతున్నాయి. నీటితో పాటు ప్రమాదకర స్థాయిలో పాములు, తేళ్లు ఇండ్లలోకి చేరడంతో ప్రాణభయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన దుస్థితి నెలకొంటుంది..దీంతో కాల్వ సమీప వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..ఈ కాల్వలో సిమెంట్ లైనింగ్ లేకపోవడంతో కాల్వలో సమీప ఇండ్లకు సంబంధించిన డ్రైనేజీ వాటర్ సైతం స్టోరేజి కావడంతో ఇండ్లలోకి దోమలు విపరీతంగా రావడంతో ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాధరి కిశోర్ కుమార్, ప్రస్తుత ఎమ్మెల్యే మందుల సామేల్ లు బృందావన్ కాల్వ ప్రక్షాళన కోసం కృషి చేస్తామని... హామీలు ఇచ్చి కేవలం పరిశీలనకే పరిమితమౌతున్నారే తప్పా... ప్రతిపాదనలు పంపడంలో మాత్రం విఫలమౌతున్నారని మున్సిపల్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా ఈ వేసవికాలంలో సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రతిపాదనలు అందించి,సత్వరమే నిధులు మంజూరు చేయించి, పూర్తి స్థాయిలో ఈ వేసవి కాలంలోనే బృందావన్ కాల్వ మరమ్మతు పనులు పూర్తి అయ్యేలా చూడాలని మున్సిపల్ ప్రజలు,మేధావులు,రాజకీయ మేధావులు డిమాండ్ చేస్తున్నారు.



## తెలంగాణ అమరవీరులకు ఇచ్చిన హామీల అమలుపై 10న జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

మోత్కూరు, మార్చి 08 (వార్త వేదిక సూర్య): తెలంగాణ అమరవీరులకు ఇచ్చిన హామీ లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామ రోజు వీరాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన మోత్కూరు లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ తొలి,మలి,దశ ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని ఇవ్వడంతో పాటు ఉద్యమకారులను,అమరవీరుల కుటుంబాలనుఅన్ని విధాలుగా ఆదుకుంటామని అనేక వాగ్దానాలతో ముందుకు వచ్చి నేడు విస్మరించిదన్నారు. తెలంగాణ అమరవీరుల బలిదానాలు వృధా కానివ్వకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల10న హైదరాబాద్ లోని గన్ పార్క్ దగ్గర మిలియన్ మార్చ్ తరహాలో భారీ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గన్ పార్క్ జరిగే కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలోని విజయవంతం చేయాలని కోరారు.






Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**